

# రక్షణీతి

గర్రెపూడి రాధాకృష్ణమూర్తి

సాయంత్రం ఏడు గంటల సమయం. వీధి, దీపాలు అక్కడక్కడ వెలుగుతున్నాయి. అందరూ అత్యవసర పరిస్థితుల్లో లాగా ఇళ్ళకు పరుగులు తీస్తున్నారు. తివారీ పాన్ షాప్ ముందర నుంచొని కింగ్ సైజ్ సిగరెట్ పొగ లోంచి ఆహ్లాదంగా రింగులు వదులుతూ, రాంప్యారి పాన్ రుచిని ఆస్వాదించే తన్మయంలో ఉన్నాడు ఆనందరావు. ఆ సమయంలో ఇక నుంచి సిగరెట్లు తాగకూడదు అని శ్రీమతి ఇచ్చిన వార్నింగ్ ఆనందరావు మనోఫలకంలో నుంచి చెరిగిపోయింది.

భార్యను నొప్పించటం ఇష్టంలేక, 'అలాగే' అనేవాడు ఆనందరావు ఆ క్షణికావేశంలో. కాని మొదటి రోజు మొదటి గంటలోనే తెలిసిపోయింది ఆనందరావుకు సిగరెట్‌లు మానెయ్యడం ఎంత దుర్భరమైన నియమమో, తను ఎంత అవివేకంగా ఎంత అనాలోచితంగా మాట ఇచ్చాడో! ఎలా మరి? అందులోనూ ఆదిలక్ష్మి అదే ఆనందరావు శ్రీమతి - ఆశ ఫలించకుండానే పేగులు లెక్క పెట్టగల సమర్థురాలు. ఆ ఆపత్కర సమయంలోనే ఆనందరావుకి రామనాథం చీకట్లో దివిటీలా వెలుగు ప్రసాదించాడు. రామనాథం రోజుకు ఇరవై సిగరెట్లు మామూలుగా కాలుస్తాడు. ఆఫీసు నుంచి బయట పడగానే రెండు రాం ప్యారీ కిళ్ళీలు - ఒకటి నోట్లో రెండోది జేబులో - తో ఇంటి ముఖం పడతాడు. అతనే చెప్పాడు. భార్య పోరు పడలేక ఇంట్లో సిగరెట్లు తాగటం మానేశాడుట. ఆవిడ అనుమాన నివృత్తికి కిళ్ళీలు మొదలుపెట్టాడు. అతనే చెప్పాడు. ఈ కిళ్ళీల సువాసన సిగరెట్ వాసనను తోసి పుచ్చుతుందని, అంతే! ఆ క్షణం నుంచే ఆనందరావుకు రామనాథం అడుగుజాడలు అనుసరించడం ఆరంభించాడు.

అలా రాంప్యారీ కిళ్ళీ నములుతూ ఆహ్లాదంగా సిగరెట్ పొగ రింగులు వదులుతూన్న సుఖ సమయంలో నిన్న సాయంత్రం తివారి చేసిన హెచ్చరిక 'హలో' అన్నది. తను కిళ్ళీ వేసుకుని సిగరెట్ వెలిగించే క్షణాన "బాబూ షాప్ ముందర సిగరెట్ కాల్చకండి" అన్నాడు తివారి.

"ఏం?" ఆనందరావు అమాయక ప్రశ్న.

"మీకు తెలియదా సార్? బహిరంగ ప్రదేశాల్లో ధూమపానం చెయ్యకూడదని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది గద సార్!"

"అవునయ్యా - నడిరోడ్డు పక్కన బహిరంగ స్థలం ఎలా అవుతుంది"

"ఏమో సార్? వార్నింగ్‌లు వస్తున్నాయ్"

"సరే సరెలేవయ్యా! సుప్రీంకోర్టు నిన్న తీర్పు ఇస్తే అది అందరికీ తెలియాలా? దేశమంతా అందరికీ తెలియాలంటే అందుకు తగిన ప్రచారం. వ్యవధి కావాలా లేదా? అది నిన్న ఆనందరావు తర్కం. అలా సిగరెట్ పొగ రింగుల్లో ఫ్లాష్‌బ్యాక్ చూస్తున్న ఆనందరావు "పదండి సార్!" అని ఎవరో చెయ్యి పట్టుకోవటంతో ఈ లోకంలోకొచ్చాడు. పోలీసు యూనిఫారంలో ఉన్న వ్యక్తి తన చెయ్యి పట్టుకుని ఉన్నాడు. రోడ్డు మీద సైకిళ్ళు, ఆటోలు, కార్లు, బస్సులు మనుషులతో సహా మామూలుగానే నడుస్తున్నాయి. తన నలభై సంవత్సరాల జీవితంలో ఎన్నడూ, ఎదుర్కోని పరిస్థితి! ప్రభుత్వాంగంలో పనిచేసే తనకు అనూహ్యమైన అవమానం! నడిరోడ్డు మీద ఒక పోలీసు తన



### ఉత్సాహాన్ని ఇచ్చే పచ్చదనం

చుట్టు పక్కల పచ్చదనం ఉంటే మన మనసు ఎంతో ఆహ్లాదంగా ఆనందంగా ఉంటుంది. దానితో శరీరం, ఆరోగ్యంగా ఉన్నట్లు అనిపిస్తుంది. అదే చెట్టు లేని చోటకు వెళితే మనసులోని ఆనందం అంతా ఎగిరిపోతుంది. ఇల్లు, ఆఫీసు చుట్టు పక్కల చెట్లు ఉన్నట్లయితే చేసే పని ఏదైనా సులభంగా చెయ్యగలుగుతాము. వాషింగిటన్‌లో ఇటీవల జరిగిన పరిశోధనల్లో పచ్చదనం ఉన్నచోట పని త్వరితంగా జరుగుతోందని గుర్తించారు. చుట్టు పక్కల పచ్చదనం కారణంగా ఉత్పాదనలు పన్నెండు శాతం పెరిగాయని, బహుశా దీనికి ఉత్సాహవంతమైన ప్రభావం చూపి చురకుగా పని చెయ్యడానికి తోడ్పడటమేనని తెలుస్తోంది.

చెయ్యి పట్టుకోవడం!

"ఎవరండీ మీరు? మొదట చెయ్యి వదలండి" దర్పంగానే అన్నాడు ఆనందరావు ప్రభుత్వోద్యోగి హోదాలో. పాన్ షాప్ తివారిని అక్కడున్న మిగతా మనుషుల్ని గమనిస్తూ.

తివారీ ఆనందరావు చేతిలో సిగరెట్ సూచిస్తూ కనుసైగ చేశాడు. ఆనందరావు ఇవేమీ గమనించే స్థితిలో లేడు.

"ఇన్‌స్పెక్టర్ గారు రమ్మంటున్నారు. పదండి" చెయ్యి వదలకుండా పోలీసు కంఠం ఆదేశించింది.

"ఇన్‌స్పెక్టర్ ఎవరు? నేను రావటమేమిటి? చెయ్యి వదలవయ్యా మొదట!" ఆనందరావు ఈసారి గట్టిగానే అన్నాడు.

"మీరు చేతిలో సిగరెట్ పారెయ్యండి ముందు" వెనకనుంచి ఆనందరావు చెవిలో ఊదారు.

"బహిరంగ స్థలంలో సిగరెట్ కాలుస్తున్నందుకు" పోలీసు ఆనందరావు చెయ్యి వదలకుండానే సమాధానం చెప్పాడు.

"ఇది మెయిన్ రోడ్. ఇక్కడ సిగరెట్ తాగకూడదని ఎవరన్నారు?". అసహనంగా ప్రశ్నించాడు ఆనందరావు.

"అదంతా ఇన్‌స్పెక్టర్ గారి నడగండి సార్! అదిగో ఆ జీప్‌లో ఉన్నారాయన. పదండి." తను వదలబోవడం లేదనే విషయాన్ని స్వరంలో తెలియబరుస్తూ ఆనందరావును సున్నితంగా లాగుతూ ముందుకు దారితీశాడు పోలీసాయన.

"చెయ్యి వదలవయ్యా! నేనూ గవర్నమెంట్ ఉద్యోగినే తెలుసా?" అహం గాయపడుతుండగా పళ్ళ బిగువున అన్న మాటలు.

ఏ మూడ్‌లో ఉన్నాడో పోలీసాయన ఆనందరావు చెయ్యి వదిలి పక్కనే నడిచాడు. రోడ్‌కు అవతలివైపున జీప్ ఆగి ఉన్నది. ఇంజన్ రన్నింగ్‌లోనే ఉన్నది. డ్రైవరు పక్క సీటులో ఇన్‌స్పెక్టర్ కూర్చుని ఉన్నాడు. పోలీసాయన ఆనందరావుని ఇన్‌స్పెక్టర్ కూర్చున్న వైపుకు తీసుకెళ్ళి "ఇరుగో సార్!" అన్నాడు ఆనందరావును చూపిస్తూ.

"కూర్చోండి సార్!" అన్నాడు ఇన్‌స్పెక్టర్ తలతో వెనక సీటు చూపిస్తూ. "ఏమిటండీ? నేనెందుకు కూర్చోవటం? నేనేం చేశాను?" ఉద్రేకంగా అడిగాడు ఆనందరావు.

"ఏం నువ్వు చెప్పలేదా?" అన్నట్టు ఆనందరావును హాజరుపరిచిన పోలీసాయనను కళ్ళతోనే ప్రశ్నించాడు ఇన్‌స్పెక్టర్.

"చెప్పాను సార్!" వినయంగా విన్నవించుకున్నాడు పోలీసాయన.

"సరే... నువ్వెళ్ళి మిగతా పని చూడు" అని హుకుం జారీచేసి "ఎక్కండి బండి" అన్నట్టు ఆనందరావుకు సైగచేవాడు ఇన్‌స్పెక్టర్.

"రోడ్ మీద సిగరెట్ తాగటం నేరం ఎలా అవుతుందండీ?" ఆనందరావు ఇన్‌స్పెక్టర్‌ను రెట్టించాగు.

"ఎక్కవయ్యా ముందు..." ఇన్‌స్పెక్టర్ అసహనంగా క్రర చూపిస్తూ ఆజ్ఞాపించాడు "సార్" నించి ఒక్క మెట్టు దించుతూ.

"నేనూ గవర్నమెంటు ఉద్యోగినేనండీ..." ఆనందరావు బలహీనంగా హెచ్చరించబోయాడు.

"అదంతా స్టేషన్‌లో... ఎక్కు ముందు..." ఉరిమాడు ఇన్‌స్పెక్టర్. ఆనందరావు మర్యాద మరో మెట్టు దించుతూ.

ఆనందరావుకు చెమటలు పట్టినై. జీవితంలో పోలీసు యంత్రాంగంతో ఇదే మొదటి భేటీ. వెనక నుంచి జీపు ఎక్కాడు. అప్పటికే వెనక సీట్లో నలుగురు కూర్చుని ఉన్నారు. చీకట్లో మొహాలు కన్పించటం లేదు. ఒక సీట్లో ఇద్దరు సర్దుకుని ఆనందరావుకు చోటిచ్చారు. రొద చేసుకుంటూ జీపు కదిలింది. పక్క నుంచి చెమట కంపుతో పాటు ఘాటైన బీడీ వాసన ఆనందరావు ఘ్రాణేంద్రియాల్ని అదరగొట్టినై. ఆనందరావు మెదడు తాత్కాలికంగా మొద్దుబారిపోయింది. జీపు ఎటు వెళ్తున్నదీ తను ఎక్కడున్నాడు తర్వాత ఏం జరగబోతున్నది ఇత్యాది ప్రశ్నలు తోచటం, వాటికి సమాధానాలు అంతా కోమాలోకి వెళ్ళిపోయినై. ఏదో వీధిలైటు వెలుగు జీపులో ఎదురుగా కూర్చున్న వ్యక్తుల ముఖాల మీద పడింది. అందులో ఒక ముఖం ఎక్కడో చూసినట్లు అనిపించే లోగా జీపులో మళ్ళీ చీకటై పోయింది. తన చేతిలో సిగరెట్ ఎప్పుడు ఎలా పడిపోయిందో తెలీదు. రాంప్యారీ కిళ్ళీ నోట్లో బెరడు కట్టినట్టు ఫీలింగ్.

"దిగండి..." ఇన్‌స్పెక్టర్ హెచ్చరికతో ఈ లోకంలో కొచ్చాడు ఆనందరావు. జీపు ఎప్పుడు వచ్చి పోలీసు స్టేషన్‌లో ఆగిందో గమనించలేదు. అయిదుగురు నిందితులూ జీపు దిగారు. ఇన్‌స్పెక్టర్ జీప్ దిగుతూండగానే స్టేషన్‌లో పోలీసు వచ్చి సెల్యూట్ కొట్టాడు.

"ఊఁ... ఈళ్ళను తీసుకెళ్ళి లోపల కూర్చోబెట్టు. సుబ్బారావును రిపోర్టు రాయమను" అంటూ జీపు దిగి లోపలికెళ్ళి పొయ్యాడు ఇన్‌స్పెక్టర్.

"పదండి... " స్టేషన్ పోలీసు, వెనకనుంచి ఐదుగురినీ లోపలికి మాటతోనే తోశాడు.

అప్పుడు తలెత్తి చూశాడు ఆనందరావు. ఎర్ర ఇటుకల భవంతిపైన ఓ బల్బు నీరసంగా వెలుగుతోంది. చీకట్లో బోర్డు మీది అక్షరాలు కన్పించటం లేదు. మిగతా నలుగురితోనూ యాంత్రికంగా లోపలికి నడిచాడు ఆనందరావు. అదో పెద్ద హాలు. కుడివైపు గోడ మీద ఒకటి, ఎడమవైపు దూరంగా ఉన్న మరో గోడ మీద ఇంకొకటి ట్యూబ్‌లైట్లు వెలుగుతున్నాయి. పైన, గోడ మూల విరివిగా బూజు. దూరంగా ఉన్న గోడ దగ్గర టేబులు ముందర ఒకతను తల వంచుకుని ఏదో పని చేస్తున్నట్లున్నాడు. హాలు మధ్యలో పెద్ద టేబులు మీద ఫైళ్ళ కట్టలు. టేబులు మీద, ఫైళ్ళ మీద పేరుకుపోయిన దుమ్ము. ఆ ఫైళ్ళ మధ్య ఒకాయన కూర్చుని ఫైళ్ళు తిరగేస్తున్నాడు. లోపలికి తమతో పాటు

## చిట్కాలు

* రోల్డ్ గోల్డ్ లేదా సిల్వర్‌పై గోల్డ్ పాలిష్ అభరణాలు త్వరగా మెరుపును కోల్పోకుండా ఉండాలంటే ఆ నగలపై ఆయా రంగు నెయిల్‌పాలిష్ వేస్తే సరి.
* ఫ్రిజ్‌లో పెట్టే బాటిల్స్ మురికిగా తయారైతే వాటిల్లో రాత్రిపూట కొన్ని కాగితం ముక్కలు, వాషింగ్ పౌడర్, కాసిని చిన్న రాళ్ళు వేసి, ఉదయం కడిగితే కొత్త వాటిలా మెరవడం ఖాయం.
* చపాతీలు లేదా పుల్కాలు ఎక్కువ సేపు మెత్తగా ఉండాలంటే ఒక చిన్న అల్లం ముక్కను కోసి వాటిపై ఉంచాలి.
* దుస్తుల మీద నూనె పడినట్లయితే వెంటనే గ్లిజరిన్ వేసి రుద్ది ఎండలో ఆరవేసి ఆ తరువాత సర్ఫ్ నీటిలో ఉతికి మళ్ళీ ఎండలో వేసినట్లయితే నూనె మరకలు మటుమాయం అవుతాయి.
* షర్ట్ కాలర్ బాగా మురికిగా ఉంటే ఆ ప్రదేశంలో కొంచెం టాల్కమ్ పౌడర్ చల్లి కొన్ని గంటల తరువాత బ్రెష్‌తో రుద్దితే తప్పక ఫలితం ఉంటుంది.
* పాత్రల నుంచి కోడిగుడ్డు వాసన పోవాలంటే మరిగించిన తేయాకులో కొంచెంగా డిటర్జెంట్ పౌడర్ కలిపి పాత్రలు తోమితే ప్రయోజనం ఉంటుంది.

వచ్చిన పోలీసాయన "సుబ్బారావు గారూ... ఇరుగో" అని అయిదుగురినీ అప్పజెప్పేసి వెళ్ళిపొయ్యాడు.

"ఈ బెంచీ మీద కూర్చోండి సార్!" అన్నాడు ఆ సుబ్బారావు అనే ఆయన ఆనందరావునుద్దేశించి "కూర్చోండయ్యా!" అన్నాడు మిగతా వాళ్ళకేసి చూస్తూ.

ఆనందరావు బెంచిమీద కూర్చున్నాడు. అప్పుడు తనతో పాటు వచ్చిన వ్యక్తుల ముఖాలు గమనించాడు ఆనందరావు. తన పక్కనే ఉన్న వ్యక్తికి 50 పైనే ఉంటాయి. పక్కనే ఏదో పల్లెటూరు నుంచి వచ్చి ఉండాలి. ముతక బట్టలు, తల పాగ, గుబురు మీసాలతో పాటు సగం పెరిగిన గడ్డం, కాళ్ళకు అరిగిపోయిన హవాయి చెప్పులు. తల పాగ తీసి దులిపి బుఱ్ఱ గోక్కుంటూ కూర్చున్నాడు. రెండో అతను చిన్నవాడే - పదహారు పదిహేడు సంవత్సరాల వయస్సు - నల్ల షర్ట్ - బిగుతైన నల్ల ప్యాంటు - వెడల్పాటి బెల్టు - దుబ్బు జుట్టు - పొడుగాటి సైడ్ బర్న్స్. మూడో మనిషి - బాగా ముసలివాడు. చింపిరి జుట్టు - మాసిపోయిన గడ్డం - చింకి బట్టలు - ఇతన్నే ఎక్కడో చూసినట్టు ఆ ... ఇరానీ హోటల్ ముందర కనపడుతుంటాడు. హోటల్‌కు వచ్చీపోయే వాళ్ళు ఏదైనా దయ తలిచి ఇస్తే తింటాడు. అంతే... ఆఖరి అతను కాలేజీ స్టూడెంట్ అయి ఉండొచ్చు.

"మేం ఇక్కడ ఎంత సేపుండాలండీ?" ఆనందరావు సుబ్బారావుని అడిగాడు.

"తెలీదండీ..." పొడిగా, తలెత్తకుండా సుబ్బారావు జవాబు.

"ఈ... అదే మా కేసు విచారించేది ఎవరు?"

"మిమ్మల్ని తీసుకొచ్చిన ఇన్‌స్పెక్టర్‌గారొచ్చి చేస్తారు".

"మరి ఆయన రారేం?" అన్న ఆనందరావు ప్రశ్నకు సమాధానంగా కుడి వైపు ద్వారం లోంచి వస్తూ "ఇయ్యాళ ఇరవై కేసులు గావాలన్నారు సార్. ఇదుగో వీళ్ళతో గల్పి ఇరవై రెండు. ఇగ నే బోతన్నా" అంటూ నిష్క్రమించాడు సదరు ఇన్‌స్పెక్టర్‌గారు. ఇన్‌స్పెక్టర్ నిష్క్రమణతో టక్కున లేచి నుంచున్నాడు ఆనందరావు.

"అదేమిటి మమ్మల్ని ఇలా వదిలేసి వెళ్ళిపోయాడు ఆయన?" సుబ్బారావును ప్రశ్నించాడు ఆనందరావు. ఆనందరావువైపు జాలిగా నవ్వి తిరిగి తన ఫైళ్ళలో నిమగ్నమయ్యాడు సుబ్బారావు.

"మేమిలా ఎంతసేపు ఉండాలండీ ఇక్కడ?" ఆనందరావు ప్రశ్న.

"ఇదిగో మీరంతా ఆ గోడ దగ్గర బెంచీ మీద కూర్చోండి. ఆయన్ను పని చేసుకోనివ్వండి. ఏయ్ 124 వాళ్ళను ఆ బెంచీ మీద కూర్చోబెట్టు" విసుగ్గా అరిచాడు దూరంగా గోడ దగ్గర కూర్చున్న వ్యక్తి. "ఇందాకట్నించి చూస్తున్నాను. చేసే వెధవ పనులకి తోడు ఆఫీసర్లలా అధారిటీ" తిరిగి ఫైళ్ళలోకి తల వంచుతూ - ఆ 124 అన్న పోలీసాయనను హెచ్చరిస్తూ.

ఒన్ ట్వంటీ ఫోర్ గారు వచ్చి "పదండి సార్" అంటూ ఆనందరావుతో పాటు మిగతా నలుగుర్నీ సుబ్బారావు టేబుల్‌కు అటువైపు దూరంగా గోడ వారగా ఉన్న బెంచీకి తోలుకెళ్ళి అక్కడ వాళ్ళు కూర్చున్నాక వెళ్ళిపొయ్యాడు. చెమట కారుతూ జిడ్డోతున్న ఆ ఒన్ ట్వంటీ పోర్ ముఖం చూస్తేనే ఆనందరావుకి చిర్రెత్తుకొచ్చింది. ఆ బెంచీ మీద అంతకుముందే మరో నాలుగు శాల్తీలు ఉన్నయ్. ఆ నలుగురూ చెత్త కుండీల దగ్గర వెతుక్కునే రకమని తెలుస్తూనే ఉన్నది. ఎదుటి వాళ్ళ మొహం చూసి సహించే శక్తి లేక, స్టేషన్‌లో మనుషులనూ చూసే ధైర్యం లేక నలుగురూ తలలు దించుకు కూర్చున్నారు. తను ఎయిర్ కండిషన్డ్ రూంలో కూర్చుని ఉండగా తనను కలవడానికి వచ్చినవాళ్ళు విజిటర్స్ రూంలో ఎదురు చూడ్డం మాత్రమే ఎరిగిన ఆనందరావుకి ఇటువంటి మనుష్యుల సరసన కూర్చోవాలంటే కంపరంగా ఉన్నది. ఇంతవరకూ ఇటువంటి మనుషుల సరసన అందులోనూ పోలీసు స్టేషన్‌లో నిందితుడిగా కూర్చోవలసి వస్తుందని ఆనందరావు కలలో కూడా తలచని విషయం. తన ఆఫీసులో సహ ఉద్యోగులకు, అధికారులకు తెలిస్తే తన పరువు ఏమైపోవాలి? రోషంతోనూ, అవమానంతోనూ ఆనందరావు తల క్రుంగిపోయింది. అలా క్రుంగిన తల నేలను పరికిస్తూ ఉంటే కింద నేల మీద తడి అంతా వర్షపు నీళ్ళతో కూడిన మడుగులు, ఇటూ అటూ ఎదురుగా అంతా నీళ్ళ మడుగులే.

ఇక్కడికి ఇన్ని నీళ్ళు ఎలా వచ్చినై? ఎదురుగా గోడ కూడా తడిగా ఉన్నది. తలెత్తి చూస్తే కప్పు నుంచి వాన నీరు బొట్లు బొట్లుగా పడినట్లు చాలా చోట్ల ఆనవాళ్ళు. అప్పుడు గుర్తొచ్చింది ఆనందరావుకి ఆ ఉదయం వర్షం పడిన విషయం. తాము కూర్చున్న బెంచీ మీద కూడా అక్కడక్కడా నీళ్ళు. ట్యూబులైటు చుట్టూ నల్లగా అసహ్యంగా బూజు. హాలంతా ఏదో వాసన. అన్ని గోడల వారనా ఫైళ్ళు రెండడుగులు, మూడడుగులు కొండొకచో నాలుగడుగుల ఎత్తు దాకా ఫైళ్ళు విశ్రాంతి తీసుకుంటున్నయ్. ఆ ఫైళ్ళ పరిస్థితి, రంగు వాటి చుట్టూ పేరుకుపోయిన బూజు చూస్తే వాటి వయసు అంచనా వేయటం దుస్సాధ్యం. టేబుల్సూ కుర్చీలు అన్నీ వేలం సరుకులా ఉన్నయ్. గోడ గడియారం ఏడూ ముప్పావు చూపిస్తోంది. ఆనందరావుకు కోపం చిరాకు, కంపరం అసహ్యం అన్నీటినీ మించి నిస్సహాయత తెరలు తెరలుగా వచ్చి ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయ్.

నిన్న తివారి హెచ్చరించినప్పుడే తను జాగ్రత్త పడి ఉంటే... ఎంత బావుండేది? దినపత్రికలో వార్త వస్తే అది దేశం నలుదిక్కులా ప్రచారం కావాలి, చదువు వచ్చిన వాళ్ళకూ రానివాళ్ళకు తెలియాలి. ఇదంతా జరిగి, తర్వాత గదా తప్పు చేసిన వాళ్ళను పట్టుకోవటమూ శిక్షించడమూ... ఇదంతా ఆలోచించే తను తివారీతో సరదాగా "నీ షాపు ముందర కాకపోతే పక్కన కాల్చుకుంటానులేవయ్యా..." అని పరిహాసమాడాడు.

ఇంతలోనే ఇలాంటి అవాంతరం

ముంచుకొస్తుందనీ, తివారి హెచ్చరించిన ఇరవై నాలుగ్గంటల్లోగా తను నిందితుడు అవుతాననీ ఇలా పోలీసు స్టేషన్‌లో తేలుతాననీ ఎన్నడూ ఊహించని విషయం.

"ఇంకా ఎంత సేపు ఈళ్ళనిక్కడ కూసోబెడతారూ! ఏదో ఒగటి జేసి పంపేసెయ్యండెహె!" టకటక బూట్ల చప్పుడుతో లోపలి కొచ్చిన మరో ఇన్‌స్పెక్టర్ అన్నాడు జనాంతికంగా.

దూరంగా గోడ దగ్గరున్న మనిషీ, సుబ్బారావు తలెత్తలేదు. జవాబివ్వలేదు.

"ఏయ్ సుబ్బారావు! వాళ్ళనేదో ఒహాటి సెటిల్ జెయ్యవయ్యా!" అన్నాడు ఈసారి సుబ్బారావు టేబుల్ దగ్గరకొచ్చి.

"ఏం కేసు బుక్ చెయ్యాలి?" తలెత్తకుండా వినపడీ వినపడనట్లు అడిగాడు సుబ్బారావు.

"ఏందేంది? ఈళ్ళంతా రోడ్డుమీద దమ్ము కొడుతుంటే పట్టుకొచ్చాడంటగా ఏడు కొండలు! అదే..." ఈ మాత్రం తెలీదా అన్నట్లు నిర్లక్ష్యంగా చూశాడు సుబ్బారావును.

"ఆ జి.ఓ. ఇంకా మనకు రాలేదు గదా సార్!"

"అన్నీ జి.ఓ.ల ప్రెకారమే ఏడిత్తే మనం... సరె... సర్లె... ఏదో ఒహాటి చేసి ఈయన్నీ క్లోజ్ జెయ్..." ఇరకాటంలో గొంతు కరకరకమంది ఇన్‌స్పెక్టర్‌కు.

"మరి ఒక్కొక్కళ్ళకు పెనాల్టీ ఎంత?" సుబ్బారావు మరో ప్రశ్న.

"ఏహ... నీ యన్నీ అనుమానాలే... నీ యవ్వ... ఏదో ఒహాటి జేసి వాళ్ళందర్నీ బయటకు దోలు. అరగంటలో ఐపోవాలి. అంతే..." బూట్లు ఇంకా జోరుగా చప్పుడు చేస్తూ సీన్‌లో నుంచి నిష్క్రమించాడు ఇన్‌స్పెక్టర్.

"ఊ కానియ్... మామూలు ప్రకారం తొందరగా తెములుచ్చు..." దూరం గోడ దగ్గరాయన సుబ్బారావుకు ఉపదేశిస్తూ "అదో ఆయన్ను మొదట పంపించు. మిగతావాళ్ళు తర్వాత..." ఆనందరావును చూపించుతూ ముగించాడు.

"సార్! మీరు రండి" తనను మొదటిగా పిలిచేసరికి అంత బాధలోనూ కొంత ఉపశమనం కలిగింది ఆనందరావుకు.

"ఇక్కడ మీ పేరు అడ్రసు రాయండి సార్!" ఒక పుస్తకం ఆనందరావు ముందుకు తోస్తూ అన్నాడు సుబ్బారావు.

"ఇది ఏ నేరానికండీ?" ఆనందరావు ప్రశ్న.

"ఇందాక విన్నారు గద సార్!" సుబ్బారావు నమ్రతగా జవాబు.

## కాకి స్వగతం

మేము కాకులం
మీకు చేరువలో ఉన్నాం మీ బ్రతుకుల్లో
భాగస్తులం
మారాం చేసే పిల్లల మనసు మార్చటానికి
అదిగో కాకి 'హుష్' అని పట్టి చేతుల్తో
మమ్ములను అదిలిస్తారు
పిల్లవాడు నిద్రపోవాలంటే తాతయ్యో,
నానమ్మో కాకమ్మ కథ చెప్పడం మొదలు
పెడతారు
మహాలయామావాస్యకు పితరులకు పిండం వేసి
'కా, కా కా' అంటూ మమ్మల్ని పిలుస్తారు
ఏదైనా ఎక్కువ నలుపుగా ఉంటే 'కాకి నలుపు'
అంటారు
'కాకి పిల్ల కాకికి ముద్దు' మరి మీ పిల్లలు నల్లగా
ఉంటే మీకు ముద్దు రారా?
అల్లరి చిల్లరి వాళ్ళు గుంపు గూడితే అది
'కాకిమూక' అంటారు
లోకానుభవం లేని వాణ్ణి 'పిల్లకాకి' అంటారు
నమ్మలేని ఒక కథా వృత్తాంతాన్ని 'కాకమ్మ కథ'
అంటారు
అమ్మాయో, అబ్బాయో కారు నలుపుగా ఉండి
వివాహం జరిగితే 'కాకి ముక్కుకు దొండపండు'
అంటారు
కొందరు మమ్మల్ని పితృదేవతలని భావించి
కర్మకాండ రోజున కాకి పిండం గోడమీద పెట్టి
'కాకాకా' అని పిలుస్తారు
మాలో ఎవరైనా చస్తే అందరం చుట్టూ చేరి
ఏడుస్తాం
స్నానం చేస్తాం, అందరమూ ఒక చోట చేరి
సంతాపసభ జరుపుతాం
కాకులము మేము చచ్చినదాన్ని తింటాం
మరి మీలో 'ఖాకీ'లు మనుషులను చంపుకు
తింటారు
వాళ్ళకంటే మేము మేలు కాదా?
అయితే మీరు మాత్రం 'అడ్డమైన గడ్డి తినకండి!
మమ్మల్ని ఆడిపోసుకోకండి
ఏమిటీ కాకిగోల అనకండి - గోల కాదు
'కాకి స్వగతం'

**- వీరయ్య కాకాని**

"మెయిన్‌రోడ్ మీద స్మోక్ చెయ్యటం అపరాధమని ఎక్కడుంది?" గవర్నమెంట్ ఉద్యోగం ఆనందరావు అహాన్ని విడవటం లేదు.

"ఇదిగో ఆయనకు ప్రశ్నలు, అనుమానాలు ఉంటే పోయి అక్కడ కూర్చోమను. రేపు అసలు ఆయన వొచ్చింతర్వాత అన్నీ తెలుసుకోవచ్చు."

ఆనందరావు ప్రశ్నకు సమాధానంగా దూరపు గోడ మనిషి గొంతు పెంచాడు.

"ఎందుకు సార్ అనవసరంగా హైరానా పడతారు? ఏదో ఒకటి త్వరగా కానిచ్చి బయట పడండి..." ఆనందరావుకు రహస్యంగా "మీ మంచికే" అనే ధోరణిలో చెప్పాడు సుబ్బారావు. సుబ్బారావు వాలకం గమనిస్తూ ఉంటే సాదర భావం చోటుచేసుకుంది ఆనందరావులో. మరి మాట్లాడకుండా రిజిస్టర్‌లో పేరూ, అడ్రస్సూ నమోదు చేస్తూ "ఇవాళ రోడ్డు మీద సిగరెట్ కాల్చినందుకు మమ్మల్ని పట్టుకున్నారు. మరి నల్లగా, తెల్లగా పొగలు జిమ్ముతూ రోడ్డుమీద పొయ్యే కార్లు, టాక్సీలు, బస్సులు, లారీలు, ఆటోల మాటేమిటి సార్? అవన్నీ శిక్షాస్మృతికి అతీతమా?" సుబ్బారావుకు మాత్రమే వినపడేటట్లు ప్రశ్నించాడు ఆనందరావు.

"నేనేం చెప్పను సార్! చెప్పిన పని చేసుకుపోవటం తప్ప..." నిస్సహాయత తెలుపుతూ "ఇక్కడ సంతకం చెయ్యండి సార్" అని రెండు సంతకాలు తీసుకున్నాడు సుబ్బారావు.

"అంతేనా?" పీడ వదిలిందన్నట్లు విసురుగా బయలుదేరాడు ఆనందరావు.

"ఒక వంద కట్టాలి సార్!" ఆఖరు సీను వివరించాడు సుబ్బారావు.

"వందా? వంద దేనికండీ? ఏదండీ రూలు చూపించండి!"

"ఇంతటితో వదిలినందుకు సంతోషించండి సార్. ఆ సొమ్ము అక్కడ పడేసి ముందు ఇక్కడి నుంచి బయట పడండి సార్!" సుబ్బారావు గోప్యంగా సలహా ఇచ్చాడు. వంద తీసుకుని డ్రాయర్‌లో వేస్తూ ఆనందరావును ఇక వెళ్ళమన్నట్లు తలూపాడు సుబ్బారావు.

"రసీదు...?" ఆశ్చర్యంగా చూశాడు ఆనందరావు.

"ముందు ఇక్కడ్నించి బయట పడండిసార్! వెళ్ళండి" మందలింపుగా నవ్వుతూ వీడ్కోలిచ్చాడు సుబ్బారావు.

ఆలోచనా శక్తి పూర్తిగా నశించి నీరసంగా వాన నీళ్ళలో కాళ్ళు ఈడ్చుకుంటూ బయట పడ్డాడు ఆనందరావు. ఆ షాక్‌లో వరండాలో బెంచీ మీద కూర్చుని బీడీ కాలుస్తున్న ఏడుకొండలును గమనించే స్థితిలో లేడు ఆనందరావు.

గేటు బయటకొచ్చేసరికి మనుషులు రిక్షాలు, ఆటోలు, కార్లు, బస్సులతో రోడ్డు నిండు చూలాలులా కనిపించింది.

*